క్లుప్తంగా

ఘనంగా సీతారాముల కల్యాణం



శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

వల్లూరు : మండలంలోని తప్పెట్ల గ్రామం లోని రామాలయంలో బుధవారం సీతారా ముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. విగ్రహాల చర ప్రతిష్టా కార్యక్రమంలో భాగం గా మొదట ఉత్సవ మూర్తులకు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద పండితులు కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే జ్వరాల వ్యాప్తికి అడ్డుకట్ట

ముద్దనూరు : పరిసరాల పరిశుభ్రతతోనే జ్వ రాల వ్యాప్తిని అరికట్టవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య సూచించారు. బుధవారం ముద్దనూరు 6వ వార్డులో జ్వరాల వ్యాప్తిపై స్థానిక వైద్యాధికారులు కరిష్మా, శ్రీకాంత్‌లు పర్యటించి మాట్లాడారు. అపరిశు భ్రంగా వున్న ప్రాంతాలను గుర్తించి పం చాయతీ అధికారులకు తెలియజేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

శానిటేషన్ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

జమ్మలమడుగు : ప్రభుత్వాసుపత్రిలో పనిచే స్తున్న శానిటేషన్ సిబ్బందికి ప్రతినెల జీతాలు వచ్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని బుధవారం ఆసుపత్రి సూపరింటెండెం ట్ రఫిక్‌పాషాకు సిబ్బంది, సీఐటీయూ నాయ కుడు దాసవి విజయ్ దాసులు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్ మూడునెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారన్నారు. శానిటేషన్ జీఓ ప్రకారం వర్కర్లకు 549 జీవో ప్రకారం ప్రతినెల రూ.16వేలు ఇవ్వాలన్నారు. ఇంత వరకు పనిచేసే వారికి వీక్లీ ఆఫ్ కూడా ఇవ్వడం లేన్నారు.

చిత్తా రవి ఇంట పెళ్లిసందడి



నూతన వధూవరులతో ఎంపీ, ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల : రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఓఎల్ఎఫ్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆరోగ్యరాణిల ఏకైక కుమారుడు గిరి ప్రణీత్‌రెడ్డి–అమితల వివాహం పోరుమామి ళ్లలో బుధవారం జరిగింది. వివాహానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాదరెడ్డి, అంజద్‌బాష, కమలమ్మ, మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానం దరెడ్డి, స్టేట్ ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ విజయప్ర తాప్‌రెడ్డి, పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర మాజీ సలహా దారు నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు, అధికా రులు వధూవరులను ఆశీర్వదించారు.

ఇసుక లేక.. ఇళ్లు కట్టలేక

- ఇసుక కోసం సామాన్యుల అవస్థలు
- అడ్డదారుల్లో పెన్నానది నుంచి తరలింపు
- రూ.1400లతో ఎద్దుల బండ్లపై వస్తున్న ఇసుకను కొంటున్నారు



ఇసుక లేక ఆగిన ఇళ్ల నిర్మాణ పనులు,

ఎర్రగుంట్ల : ఇసుక దొరక్క ఇళ్లు కట్టలేక సామాన్యులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకొచ్చి మూడు నెలలు పూర్తైంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉచిత ఇసుక అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇసుక అందడం అటుం చితే పేద, సామాన్య ప్రజలు రూ. వేలు వెచ్చించినా దొరకడంలేదు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు భవనా లను కూడా ఇసుక లేక ఎక్కడిక్కడే ఆగిపోయ్యాయి. కొందరు కొత్తగా ఇళ్ల నిర్మాణలు ప్రారంభించేందుకు సాహసం చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకకు సంబంధించి శాశ్వత విధానాన్ని ఇప్పటివరకూ అమలు చేయలేదు.

నూతన ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకోవాలంటే అవస్థలు తప్పడం లేదు. ఇసుక కావాల్సిన చోట అందుబా టులో ఉండటం లేదు. ఆన్‌లైన్‌లో ఇసుక నిల్వలు లేవని చూపుతుండటంతో ఇసుక బుకింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. అయినప్పటికీ కూటమి నేతలు అడ్డదారుల్లో ఇసుకను యాథేచ్ఛంగా తరలిస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ నాయకులు, సానుభూతి పరులు, వారి బంధువులు మండల పరిధిలోని పెన్నానది నుంచి అర్ధరాత్రి పూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. కొండాపురం నుంచి ఇసు కను తరలించుకోవాలంటే భారీగా ఖర్చు వస్తుందోని కార్మికులు అంటున్నారు.

ఉపాధి కోల్పోతున్న భవన నిర్మాణ కార్మికులు

ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతు న్నారు. పూట గడవక కుటుంబ పోషణ భారమై పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకటి రెం డు రోజులయితే కార్మికులు ఓపిక పట్టగలరు. దాదాపు మూడు నెలలు నుంచి ఇసుక అం దుబాటులో లేక పోవడంతో అప్పులు చేసి కుటుం బాన్ని పోషించాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక అందక.. పనులు లేక అవస్థలు



మూడు నెలలుగా ఇసుక అందుబాటులో ఉండటం లేదు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లకు కూడా ఇసుక అందడం గగనంగా మారిం ది. మూడు నెలలుగా పూర్తి స్థాయిలో పనులు దొరకడం లేదు. పెన్నానది సమీపంలో ఉన్న ఇసుక అందడం లేదు. అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు స్పందించి పెన్నానది వద్దనే ఇసుక క్వరీని ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు ఇసుకను అం దుబాటులోకి తీసుకురావాలి.

– రాధాకృష్ణ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘంఅర్గనైజింగ్ సెక్రటరీ, ఎర్రగుంట్ల

అధికారులు.. వేధింపులు మానుకోవాలి



సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జమ్మలమడుగు : ఐసీడీఎస్ అధికారులు అంగన్ వాడీ కార్యకర్తలు, వర్కర్స్‌లపైన వేధింపులు ఎక్కు వైపోతున్నాయని వెంటనే వాటిని అపాలని అంగన్ న్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మీలు కోరారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రోజు రోజుకు పనిభారం ఎక్కువ అవుతుందని యాప్‌ల పేర్లతో అనేక రకాలైన పనులు చేయించుకుంటున్నా రన్నారు. కొత్త ప్రభుత్వం ఎర్పడిన తర్వాత అధికా రుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. అంగన్ వాడీ సహాయకురాలు, కార్యకర్తలుగా పనిచేస్తు న్నవారికి విద్యార్హతలకు సంబంధించి పాత నిబంధ నలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాజెక్టు పరిధిలో ప్రతినెల సమావేశాన్ని నిర్వహిం చాలన్నారు. పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏలను విడుదల చేయాలని కోరారు. ఫేస్‌యాప్‌ను తక్ష ణమే రద్దు చేయాలని కోరారు.

అరటి ఆధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన



కరపత్రాలను విడుదల చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురంలో బుధవారం ఫుడ్‌అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో అరటి విలువ–ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానంపై రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ న్వయకర్త ఇంజనీర్ నజ్మా మాట్లాడుతూ పులివెం దుల అరటి రకం చిప్స్ తయారీకి అనుకూలమ న్నారు. అరటి నుంచి స్మూతీ, చిప్స్, అరటితో మిల్లెట్ కేక్ తయారు చేయు విధానాలు, మెళకువ లను గ్రామస్తులకు వివరించారు. అలాగే అధ్యాప కుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కళా శాలలో అరటి మీద చేసిన విలువ ఆధారిత ఉత్ప త్తుల గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్ర మంలో విద్యార్థులు మిల్లెట్ కేక్ తయారీ విధానం, మెళుకువలు వివరించారు. కళాశాల విద్యార్థులు అరటి పండు మిల్క్ షేక్ స్వయంగా కార్యక్రమంలో చేశారు. అనంతరం శిక్షణ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. వి. సుబ్బారెడ్డి, పీడీ డాక్టర్ రాజశేఖర్, రైతులు, గ్రామ స్తులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు

జమ్మలమడుగు : మద్యం షాపులకు భారీగా దరఖాస్తులను చేసుకుంటున్నారు. అధికార, ప్రతి పక్ష నాయకులు పోటాపోటీగా మద్యం షాపులకు దరఖాస్తులు చేస్తున్నారు. మైలవరం, జమ్మ లమడుగు, పెద్దముడియం మండలాల్లో ఉన్న మద్యం షాపులకు భారీగానే దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకో వటానికి బుధవారానికి ముగియనుంది. అయితే అధికారులు మరో రెండు రోజులు అక్టోబర్ 11వరకు దరఖాస్తులు స్వీకరిస్తామంటూ ఎక్సైజ్ సీఐ సరితారెడ్డి తెలిపారు. జమ్మలమడుగు పట్ట ణం, రూరల్‌తోపాటు, మైలవరం, పెద్దముడియం మండలాలు కలిపి మొత్తం14 షాపులు ఎర్పాటు చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చారు. ముద్దనూరు ఎక్సైజ్ పరిధిలో మొత్తం 7 షాపులు కేటాయిం చారు. ముద్దనూరు 2 , కొండాపురం 2, సింహాద్రి పురం 2, తొండూరు 1 వీటికోసం టీడీపీ వైఎస్సా ర్‌సీపీ నాయకులు పోటీ పడుతున్నారు.

జమ్మలమడుగు ఏక్సైజ్ పరిధిలో భారీగా పోటీ

జమ్మలమడుగు ఏక్సైజ్ పరిధిలో ఉన్న మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు చేస్తున్నారు. రూ. 2లక్షలు చలానాలు, డీడీలు తీసి ముందుకు వస్తు న్నారు. ఇప్పటి వరకు పెద్దముడియం మద్యం షాపుకు అత్యధికంగా 12 మంది దరఖాస్తులు చేసు కున్నారు. మరో రెండు రోజులు గడువు ఉండటం తో మరన్ని దరఖాస్తులు పడవచ్చు అంటూ అధికా రులు తెలుపుతున్నారు. అలాగే అధికారం మాది మద్యం షాపులు మాకు రాకుండా ఎక్కడికి పోతాయంటూ బహిరంగంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే అధికార పార్టీ నాయకులు దరఖాస్తులు చేసుకున్న వారితో దరఖాస్తులను వెనక్కి తీసుకోవా లంటూ హుకుం జారీ చేసినట్లు తెలుస్తుంది.

జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు



దాదిరెడ్డిపల్లెలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ సరస్వతి

కమలాపురం : పంటలు సాగుచేసే రైతులు జాగ్ర త్తలు పాటిస్తు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ సరస్వతి తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డిపల్లె, దాదిరెడ్డిపల్లెల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంటలు సాగు చేసే రైతులు మేలైన, వ్యాధి నిరోధక శక్తి గల రకాల విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అయితే పం టలు సాగు చేసే 48 గంటల ముందు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలన్నారు. అలా చేయడం వలన 15–25 రోజుల వరకు ఎటువంటి చీడపీడలు ఆశిం చకుండా ఉంటాయన్నారు. వ్యవసాయ అందించే సలహాలు, జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వేరు శనగ సాగుచేసే పొలాల్లో 4 టన్నుల పశువుల ఎరువు, 100 కిలోల ఎస్ఎస్‌పీ, 33కిలోల ఎంఓపీ, 200కిలోల జిప్సం, 20కిలోల జిం క్ సల్ఫేట్ ఒక ఏకరాకు వాడాలన్నారు. పంటలకు ఆశించే తెగుళ్లను నివారించుటకు ట్రికోడెర్మా విరిడిని పిచికారి చేయాలన్నారు. 25శాతం సబ్సిడీతో అం దించే శనగ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పంటల సాగులో విత్తన శుద్ధి తప్పనిసరి



ఘన జీవామృత తయారీ గురించి రైతులకు వివరిస్తున్న సిబ్బంది

వేముల : పంటల సాగులో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ ప్రభాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. వేములలో బుధవారం నిర్వ హించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో పంటను సాగు చేసుకోవాలని, ఎరువులను, పురుగు మం దులను అవసరం మేరకే వాడాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా చూడాలన్నారు. ఇందుకు అవసరమైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలను పాటించాలన్నారు. అనంతరం ఏఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని రకాల పంటలు, వాటి యాజ మాన్య పద్ధతులు, ఆయా పంటలలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణకు సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. పంటలకు ఘన, ద్రవ జీవామృతాల తయారీ గురించి రైతులకు వివరించారు. వీటిని పం టల సాగుకు వాడటం ద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో భూములు సారవంతమవుతాయన్నారు. కార్యక్ర మంలో వీహెచ్ఏ హారిక, రైతులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలి

పులివెందుల టౌన్ : రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్‌ను నియ మించి నిధులు కేటాయించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యరప్రరెడ్డి సురేం ద్రరెడ్డి డిమాండ్ చేశారు.

పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 70 లక్షలకుపైగా ఉన్న రెడ్డి సామాజికవర్గంలో 80 శాతం మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారన్నారు. రెడ్డి రైతులకు సబ్సి డీలో ట్రాక్టర్లు మరియు వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పరికరాలు తదితర వాటిని ఇవ్వాల న్నారు. స్వయం ఉపాధి సహాయక రంగాలలో చేయూత, రెడ్లకు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు రెడ్డి రైతు మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. విదేశీ విద్యకు వెళ్లే పేద, మధ్య తరగతి రెడ్డి విద్యార్థులకు రూ.20 లక్షలు విదేశీ విద్య నిధి ఇవ్వాలన్నారు. కార్యక్రమం లో ఆర్‌సీడీఎస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత, ఆర్‌సీ డీఎస్ ప్రతినిధులు వి.వెంగల్‌రెడ్డి, శివనాగిరెడ్డి, జగదీశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పులివెందుల రూరల్ : పట్టణంలోని విజయ్ గార్డెన్‌లో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో 1997–99 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అప్పటి గురువులు, ప్రిన్సిపాల్ అంకిరెడ్డి అధ్యాపకులు కృష్ణయ్య, సుబ్బరాయుడు, నారాయణరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 25 ఏళ్ల తర్వాత అప్పటి విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒకరికొకరు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అప్పటి అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా అమ్మవారి బిందె సేవ



వేముల : సరస్వతిదేవి అలంకారంలో శ్రీనల్లనమ్మ



సింహాద్రిపురంలో సరస్వతిదేవి అలంకారంలో చౌడేశ్వరిమాత



వల్లూరులో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



కొండాపురంలో సరస్వతీదేవి అలంకరణలో పెద్దమ్మతల్లి



ముద్దనూరులో సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు

పులివెందుల టౌన్ : అమ్మవారి మూలా నక్షత్రాన్ని పురష్కరించుకుని బుధవారం అమ్మవారిశాల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్, శాశ్వత ఉభయదారుల ఆధ్వర్యంలో పెళ్లికాని యువకులు కఠిన ఉపవాసంతో బిందె సేవలో పాల్గొన్నారు. కలశానికి అమ్మవారి ప్రతిమను ఉంచి పూలమాల లతో అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ బిం దెసేవను నిర్వహించారు. అలాగే పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు సరస్వతిదేవి అలంకా రంలో, అలాగే అంకాలమ్మ ఆలయంలో సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. బ్రాహ్మ ణపల్లెలోని గంగమ్మ ఆలయంలో మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

వేములలో..

వేముల : గొల్లలగూడూరు గ్రామంలోని శ్రీనల్లనమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి మహిళలచే లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.



పులివెందుల: సరస్వతిదేవి అలంకారంలో వాసవీమాత

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : దసరా ఉత్సవాలలో భాగంగా కన్యకాపరమేశ్వరిదేవికి బిందెసేవ ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోని దిగువపట్నం కాలనీ సమీ పంలో ఉన్న శ్రీవాసవి తోట నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని ఎత్తుకుని సంకీర్తనలు పాడుతూ భక్తులు అమ్మవారికి బిందెసేవ ఉత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు.



చెన్నూరులో సరస్వతీదేవిగా చౌడేశ్వరి అమ్మవారు

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థా నంలో బుధవారం మూలా నక్షత్రం పురస్కరిం చుకుని శ్రీవాసవీమాత అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం వాసవీమాత బిం దెసేవ ఉత్సవం గ్రామ వీధులలో నిర్వహించారు. రాత్రి ఆలయంలో వాసవీమాతకు సరస్వతి అలంక రణ చేయగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నార న్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక శ్రీ కందుల ఓబుల్‌రెడ్డి చారిటీస్ ఐటీఐలో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీదేవీ ఆలయం నుంచి పట్టణంలోని పుర వీధుల్లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో బిందె సేవ వైభవంగా నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన డప్పు వాయి ద్యములు, తాషాలతో చేసిన కార్యక్రమాలు అలరిం చాయి. ఏడవ రోజు అమ్మవారు సరస్వతిదేవి అలం కారంలో దర్శనమిచ్చారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : ఏడవ రోజు తలపనూరు గం గమ్మ, గడ్డంవారిపల్లె రాజరాజేశ్వరీదేవి, కీర్తిపల్లె నల్ల నమ్మ, అనిమెల బోగాదమ్మ, సంగమేశ్వరాయలం లో పార్వతీదేవి. పోచంరెడ్డిపల్లె అంకాలమ్మ తల్లి, ఉరుటూరు చౌడమ్మతల్లి బుధవారం సరస్వతిదేతీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే గడ్డంవారిపల్లెలో గురువారం ఉదయం 10గంట లకు బోనా ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు ప్రకాశ్‌రెడ్డి తెలిపారు.

వల్లూరులో..

వల్లూరు : స్థానిక శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణ భవ నంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి బుధ వారం వాసవీ అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకా రంలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి పం చామృతాభిషేకం నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పాతూరు చౌడేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారు సరస్వతిదేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : చెన్నూరు పడమట వీధిలో చౌడేశ్వరిదేవి శ్రీ సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు గారెలు, పూర్ణాలను నైవేద్యంగా సమర్పిం చారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆర్యవైశ్యులు ఘనంగా బిం దెసేవ నిర్వహించారు.

కొండాపురంలో..

కొండాపురం : దత్తాపురం పునరావాస కేం ద్రంలో బుధవారం శ్రీ పెద్దమ్మతల్లి దేవాల యంలో సరస్వతిదేవి అలంకారంలో అమ్మ వారు దర్శనమిచ్చారు.



పులివెందుల: బిందెసేవలో ఆర్యవైశ్యులు



కమలాపురంలో..



జమ్మలమడుగులో..



వేంపల్లెలో..

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడికి సత్కారం



వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

కమలాపురం : స్థానిక మత్కన్యకాపరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు రవీం ద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధ వారం రాత్రి ఆయన రాకను పురస్కరించుకుని మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అంబటి సురేష్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమ ణయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్యవైశ్యులు మాజీ ఎమ్మెల్యేకు శాలువ కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమలాపురం అమ్మ వారుశాలలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించడం కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు అంబటి సురేష్, భోజన పాటి సుధాకర్, శంకర్‌రావు, అంబటి నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.